www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -08 మంగళవారం 21 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## జెఇఇ మెయిన్‌లో మనోళ్లదే హవా..



**జేఈఈ మెయిన్ 2026 సెషన్-2 ఫలితాలు విడుదల**

**దేశవ్యాప్తంగా 26 మందికి 100 పర్సంటైల్**

**వంద పర్సంటైల్ సాధించిన వారిలో 10 మంది తెలుగు విద్యార్థులు**

**టాప్ 2.50 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత**

**మే 17న జరగనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష**

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**
దేశంలో లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న జెఇఇ మెయిన్ సెషన్–2 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టిఎ అధికారులు.. తాజాగా పేపర్–1 (బిఇ/బిటెక్) పరీక్ష తుది ఫలితాలను ప్రకటించారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.జెఇఇ మెయిన్ తుది విడత **మిగతా 2లో...**

# మళ్లీ మాదే అధికారం





## జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే యుద్ధం



**జగిత్యాల / ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**
తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం అవసరమని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలోనే అన్ని రంగాలు అధ్వాన్న స్థితిలోకి వెళ్లిపోయాయని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తొలివేటు హైడ్రాపైనే అని స్పష్టం చేశారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం మొదలుపెడుతున్నట్టు ఆయన ప్రకటించారు. సోమవారం జగిత్యాలలో బీఆర్ఎస**మిగతా 2లో...**

**రాగానే హైడ్రా ఎత్తేస్తాం**

**తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం**

**రెండేండ్లలో అన్ని రంగాల్లో అధ్వానం**

**బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి**

**పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం**

**: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

## చర్చలపై అనిశ్చితి !

### మూసుకుపోతున్న దారులు !

**టెహ్రాన్ ఆగ్రహం, ప్రతీకార దాడులు తప్పవని హెచ్చరిక**

**టెహ్రాన్, వాషింగ్టన్ : ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**
పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య జరగాల్సిన రెండో దశ చర్చలపై సోమవారం అనిశ్చితి నెలకొంది. అమెరికా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తోందని పేర్కొన్న ఇరాన్, శాంతి చర్చలకు తమ ప్రతినిధి బృందాన్ని పంపే విషయమై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ప్రకటించింది. **మిగతా 2లో...**



## ఎట్లొస్తారో చూస్తాం..

**ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం**

**వచ్చే ఎన్నికల్లో చూస్కుందాం**

**ఔర్ ఏక్‌బార్ కాంగ్రెస్ సర్కార్**

**ఎవరడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం**

**భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం**

**ప్రజాపాలన ఎందుకు పోవాలో జీవన్‌రెడ్డే చెప్పాలి**

**: రైతు ఉత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**-హైదరాబాద ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**
'వచ్చే ఎన్నికల్లో నువ్వో.. నేనోడ తేల్చుకుందాం రా.. కేసీఆర్డ' అంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'ప్రజాపాలన పోవాలి.. కేసీఆర్ రావాలిడ అంటూ ఓ పెద్ద మనిషి అంటున్నారుడమా పాలన ఎందుకు పోవాలి? పాపాల భైరవుడి లాంటి కేసీఆర్ ఎందుకు రావాలో ఆయనే చెప్పాలిడ' అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రతిపక్షహోదా కూడా ఊడగొట్టకపోతే తన పేరు మార్చుకుంటానంటూ ఆయన శపథం చేశారు. ఔర్ ఏక్‌బార్ కాంగ్రెస్ సర్కార్ అంటూ నినదించారు. **మిగతా 2లో...**



## అవకాశాలను అందిపుచ్చుకునేలా

**ప్రతి రంగంలో దక్షిణ కొరియాతో భాగస్వామ్యం: ప్రధాని మోదీ**

**మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు**

**ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు**

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**
ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి.
ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, **మిగతా 2లో...**



## ఉదంపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లోయలోకి పడిన బస్సు ..20 మంది మృతి**



## కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది?



**కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న**

**సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం**

**ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు**

**బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం**

**మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష**

# జెఇఇ మెయిన్‌లో మనోళ్లదే హవా..

**మొదటిపేజీ తరువాయి**

ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఈ పరీక్షల్లో దేశవ్యాప్తంగా 26 మందికి 100 పర్సంటైల్ స్కోరు రాగా.. వీరిలో ఏకంగా 10 మంది తెలుగు విద్యార్థులే ఉండటం విశేషం. 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టిన వారిలో జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి (ఎపి), మంథా శివ కామేశ్ (తెలంగాణ), నరేంద్ర బాబు గారి మహిత్ (ఎపి), తుంగా దుర్గా సుప్రభాత్ (ఎపి), డి భవితేశ్ రెడ్డి (తెలంగాణ), పసల మోహిత్ (ఎపి), సాయి రిత్విక్ రెడ్డి (తెలంగాణ), వివాన్ శరద్ మహేశ్వరి (తెలంగాణ), బి వెంకట చంద్రశేఖర్ రెడ్డి (ఎపి), రిషి ప్రేమ్‌నాథ్ (తెలంగాణ) ఉన్నారు.

జెఇఇ (మెయిన్) సెషన్ 1, సెషన్ 2 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని జాతీయ ర్యాంకులను కేటాయించారు. ఈ పరీక్షల్లో రాణించి టాప్‌లో నిలిచిన మొత్తం 2.50 లక్షల మందికి జెఇఇ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కల్పిస్తారు. మే 17న జరిగే ఈ పరీక్షకు ఏప్రిల్ 23 నుంచి మే 4 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. 'అడ్వాన్స్‌డ్'లోనూ సత్తాచాటిన విద్యార్థులకు జోసా కౌన్సెలింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తుంటారు.

**జెఇఇ మెయిన్ ఫైనల్ కీపై అభ్యంతరాలు.. ఎన్‌టిఎ వివరణ**

జెఇఇ మెయిన్ ఫైనల్ కీపై సామాజిక మాధ్యమాల్లో కొన్ని అభ్యంతరాలు వ్యక్తం కావడంపై ఎన్‌టిఎ స్పందించింది. తుది కీలను సమీక్షించినట్లు తెలిపింది. ఏప్రిల్ 8వ తేదీ సెషన్-2 కెమిస్ట్రీ పేపర్‌లో ప్రశ్నకు (క్యూ.691121589)కు సరైన ఆన్సర్ 3 అని తెలిపింది. ఏప్రిల్ 2న సెషన్-2లో జరిగిన ఫిజిక్స్ పేపర్‌లో ప్రశ్న (క్యూ.691121200)కు సరైన సమాధానం ఆర్ 60 అని తేల్చి చెప్పింది. నిపుణుల సమీక్ష అనంతరం వచ్చిన ఈ ప్రత్యామ్నాయ క్లెయిమ్‌లు తప్పుడు వ్యాఖ్యానాల ఆధారంగా ఉన్నట్లుగా పేర్కొన్న ఎన్‌టిఎ.. ఫైనల్ కీలో ఎలాంటి మార్పులూ లేవని స్పష్టం చేసింది.

# అవకాశాలను అందిపుచ్చుకునేలా



**మొదటిపేజీ తరువాయి**

ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లీ జే యోంగ్ భారత పర్యటనలో ఉన్న దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్, ప్రధాని నరేంద్ర మోదీలతో కలిసి సెల్ఫీ దిగారు. సోమవారం నోయిడాలోని శాంసంగ్ తయారీ కేంద్రంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర విందు సందర్భంగా ఈ ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. ఇరు దేశాల నేతల మధ్య జరిగిన ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా, భారత్‌లో శాంసంగ్ స్థానిక తయారీ సామర్థ్యాలను చాటిచెప్పారు.దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ భారత్, వియత్నాం దేశాల పర్యటనలో భాగంగా భారీ వ్యాపార ప్రతినిధి బృందంతో కలిసి వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా జరిగిన కొరియా-ఇండియా బిజినెస్ ఫోరంలో హ్యుందాయ్, ఎస్‌కే గ్రూప్, ఎల్జీ సంస్థల అధినేతలతో సహా సుమారు 250 మంది కొరియా వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. 1996 నుంచి శాంసంగ్ తన నోయిడా ప్లాంట్‌లో బడ్జెట్ మోడల్స్ నుంచి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ల వరకు తయారుచేస్తోంది.

తన మూడు రోజుల పర్యటనలో భాగంగా, దక్షిణ కొరియా అధ్యక్షుడు ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. "మహాత్మా గాంధీ శాంతి స్ఫూర్తి ప్రపంచాన్ని శాంతితో నింపాలని ఆశిస్తూ, నేను కూడా అందుకు సంయుక్తంగా కృషి చేస్తాను" అని లీ పేర్కొన్నారు. శాంతి, ప్రజాస్వామ్యం పునాదులపై ఇరు దేశాలు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు.

# ఉద్యోగం నుంచి డిస్మిస్

**ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డికి షాక్..**

**ఉద్యోగం నుంచి తొలగించిన ప్రభుత్వం**

**ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**

ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.వెంకట్రామిరెడ్డిపై కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో సర్వీస్ నిబంధనలను బేఖాతరు చేస్తూ వైసీపీ అభ్యర్థుల తరపున బహిరంగంగా ప్రచారం నిర్వహించారనే ఆరోపణలతో ఆయన్ను ఉద్యోగం నుండి తొలగిస్తూ (డిస్మిస్) సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యం కిందకు వస్తుందని, దీనిపై జరిగిన విచారణ అనంతరం ప్రభుత్వం ఈ కఠిన చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో ఆయన కేవలం ఉద్యోగాన్ని మాత్రమే కాకుండా, తనకు లభించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్లు, పెన్షన్ ప్రయోజనాలను కూడా పూర్తిగా కోల్పోతారని తెలుస్తోంది.

# ఉదంపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లోయలోకి పడిన బస్సు ..20 మంది మృతి**

**జమ్మూ, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**



జమ్మూకాశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రామ్‌నగర్ నుండి ఉదంపూర్‌కు వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలోపడింది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందారు. 36 మంది గాయాలయ్యాయి.. ఈ ఘటనపై పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కనోట్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం 10 గంటలకు కొండ ప్రాంతమైన రామ్ నగర్ నుంచి ఉదంపూర్ రహదారిపై వెళ్తున్న బస్సు మలుపు తిరేగే సమయంలో అదుపుతప్పి వంద అడుగుల లోయలోకి పడిపోయింది. సమాచారం అందిన వెంటనే స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టారు.కాగా, ఈ ఘటనపై ఉదంపూర్ -రియాసి డిఐజి శివకుమార్ శర్మ మీడియాతో మాట్లాడుతూ.. బస్సు లోయలోకి పడే సమయంలో కింద రోడ్డుపై వెళుతున్న ఆటో రిక్షాను ఢకొట్టింది. దీంతో అందులోని ప్రయాణీకులు గాయపడ్డారని తెలిపారు. ఈ ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మతులకు రెండు లక్షల నష్టపరిహారం, గాయపడిని వారికి 50 వేల రూపాయల్ని పిఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. లెఫ్ట్ నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ఘటన హదయ విదారకరమన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు సాధ్యమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఆయన జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, ఆరోగ్య శాఖలను ఆదేశించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారు ఉదంపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నారు.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది?

**వరంగల్ ఏప్రిల్ 20 (జర్నలిస్ట్ వార్త):**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభిస్తామని హెచ్చరించారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టి ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతినిధుల సమక్షంలో ప్రాజెక్టులో జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్‌అండ్‌టీ గెస్ట్ హౌజ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్‌రావు, వినోద్‌కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోననే భయంతోనే హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు.

రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్‌బీ చౌహన్‌లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు.

# చర్చలపై అనిశ్చితి !

అమెరికా నౌకాదళం తమ దేశానికి చెందిన ఒక కార్గో నౌకపై కాల్పులు జరిపి దానిని స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ ఆగ్రహించింది. ప్రతీకార దాడులు చేస్తామని హెచ్చరించింది. నౌకలోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉన్నారని రూఢ చేసుకున్న తర్వాత దాడులకు దిగుతామని తెలిపింది. ఇదిలా ఉండగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, సీనియర్ అధికారులతో కూడిన బృందం చర్చల నిమిత్తం ఇస్లామాబాద్‌కు బయలుదేరింది. తాజా పరిణామాలు పశ్చిమాసియాలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

**అమెరికా దురాక్రమణపై స్పందిస్తాం : ఐఆర్‌జిసి**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో తమ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ భగ్గుమంది. అమెరికా దళాలపై 'అవసరమైన చర్యలు' తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా దళాల దురాక్రమణపై నిర్ణయాత్మకంగా స్పందించేందుకు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సిద్ధంగా ఉన్నదని తస్నీమ్ వార్తా సంస్థ తెలియజేసింది. నౌకలో సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వున్నందున ఇరాన్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇలాంటి పరిస్థితులలో రెండో విడత చర్చలకు అవకాశమే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. ఇరాన్ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో గడువులు, అల్టిమేటంలు విధించడంపై తమకు నమ్మకం లేదని ఆయన చెప్పారు.

**దిగ్బంధనం కొనసాగినంత కాలం చర్చల్లేవు**

తమ ఓడరేవుల దిగ్బంధనం కొనసాగినంత కాలం పాకిస్తాన్‌కు ప్రతినిధి బృందాన్ని పంపేదే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. 'హర్మ్యూజ్‌ను తెరిస్తే, ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించడం కొనసాగితే మేము తప్ప అన్ని దేశాలు వ్యాపారం చేసుకుంటాయి' అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనపై మండిపడిన ఇరాన్ చర్చల బృందం సభ్యుడు, రాజకీయ విశ్లేషకుడు మహమ్మద్ మరాండీ ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు. 'ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. యూఎఇ, బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్‌లను వెంటనే విడిచిపొండి. ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగి అన్నింటినీ ధ్వంసం చేస్తుంది' అని హెచ్చరించారు..

ఇదిలావుండగా, చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్నప్పటికీ పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు జరిగే వేదిక వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**ఇరాన్ నౌకపై పలు రౌండ్ల కాల్పులు**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్ ఓడరేవుల నుండి నౌకల రాకపోకలను దిగ్బంధించిన నేపథ్యంలో తమ ఆదేశాలను ఇరాన్ నౌక ఉల్లంఘించిందని, అందుకే తమ దళాలు దానిపై కాల్పులు జరిపి ఇంజిన్ గదికి నష్టం కలిగించాయని, ఆ తర్వాత తమ నావికులు నౌకను స్వాధీనం చేసుకున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. హర్మ్మజ్ జలసంధి సమీపంలో ఈ ఘటన జరిగింది. కాగా ఇరాన్ పతాకంతో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను దాటేందుకు ప్రయత్నించిన నౌకకు చెందిన ఇంజిన్ గదిపై అనేక రౌండ్లు కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది.

**హర్మ్యాజ్‌పై పట్టును వదులుకోం : ఇరాన్**

హర్మ్యాజ్ జలసంధిపై నియంత్రణను వదులుకునే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అది తమ నుండి విడదీయరాని హక్కు అని ఐఆర్‌జిసి మాజీ కమాండర్ ఇబ్రహీం అజీజి చెప్పారు. హర్మ్యాజ్‌లో నౌకల రాకపోకలపై ఇరాన్ నిర్ణయం తీసుకుంటుందని, అనుమతులు కూడా ఇస్తుందని తెలిపారు. తాజా పరిణామాల నేపథ్యంలో శత్రువును ఎదుర్కోవడానికి హార్మ్యాజ్ ఒక ఆయుధంగా, ఆస్తిగా మారిందని తెలిపారు.

**భగ్గుమన్న చమురు ధరలు**

హార్మ్యాజ్ జలసంధిని ఇరాన్ తిరిగి మూసివేయడంతో అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ఏడు శాతం పెరిగి 96.88 డాలర్లకు చేరింది. ఇరాన్ కార్గో నౌకను అమెరికా స్వాధీనం చేసుకున్న తర్వాత శాంతి ఒప్పందానికి తలుపులు దాదాపుగా మూసుకుపోయిన నేపథ్యంలో సోమవారం చమురు ధరలు మరింతగా పెచ్చరిల్లాయి. శుక్రవారం నుంచి చమురు ధరలు పెరుగుతూనే ఉండడం గమనార్హం. హర్మ్యాజ్‌ను తెరుస్తున్నామంటూ ఇరాన్ చేసిన ప్రకటనతో దిగివచ్చిన చమురు ధరలు ఇప్పుడు మళ్లీ పెరుగుతున్నాయి. ఇప్పటివరకు పశ్చిమాసియాలో జరిగిన దాడుల్లో 3,375మంది మరణించారని ఇరాన్ సోమవారం ప్రకటించింది.

# మళ్లీ మాదే అధికారం

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కేసీఆర్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాజకీయ ప్రత్యర్థులుగా తాము దశాబ్దాలుగా ఉన్నా తమ మధ్య స్నేహం కొనసాగుతూనే ఉందని కేసీఆర్ తెలిపారు.

కాంగ్రెస్, టిడీపీ తియ్యటి, పుల్లటి మాటలు

గతంలో తెలంగాణ పదంపై అసెంబ్లీలో సైతం నిషేధం విధించిన సమయంలో, ఇక్కడి ప్రజల పట్ల, మాట్లాడే భాష, బతుకు, నీళ్లు, ఉద్యోగాలు వనరుల మీద వివక్ష ఉండేదని కేసీఆర్ గుర్తుచేశారు. ఎస్సారెస్పీ కాలువ ఉన్న ప్రాంతం మొదలు మహబూబ్ నగర్ వరకు యువత ఉపాధి కోసం వలసలకు వెళితే పల్లెల్లో వృద్ధులే మిగిలిన పరిస్థితి ఆనాడు ఉండేదన్నారు. చేసిందేమి లేకున్నా నాడు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు తియ్యటి, పుల్లటి మాటలు చెబుతూ ప్రజలను కట్టు బానిసలుగా మార్చాయన్నారు. నాటి సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలు పెంచితే దానికి వ్యతిరేకంగా తాను లేఖ రాశాననీ, కొంత మంది రైతులు వ్యతిరేకిస్తే హైదరాబాద్ బషీర్ బాగ్‌లో కాల్పులు జరిపి ముగ్గురిని చంపేశారని తెలిపారు. దాంతో తెలంగాణ సమస్యలకు పరిష్కారం ప్రత్యేక రాష్ట్రమే అని తాను నిర్ణయించుకున్నాననీ, ఒక్కడిగా బయలుదేరానని తెలిపారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీతో జతకడితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాడు తెలంగాణను ఎగబెట్టే ఆలోచనతో జాప్యం చేసిందని కేసీఆర్ తెలిపారు.

మాజీ సీఎం రోశయ్య 14ఎఫ్ తీసుకొస్తే దానికి వ్యతిరేకంగా కేసీఆర్ చచ్చుడోడతెలంగాణ వచ్చుడో అంటూ ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటే అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఆంధ్ర ప్రజా ప్రతినిధుల



రాజీనామాల బెదిరింపులతో కేంద్రం వెనక్కి తగ్గితే మళ్లీ జేఏసీ పెట్టి మూడున్నరేండ్లు ఉధతంగా ఉద్యమం చేసి తెలంగాణ సాధించినట్టు తెలిపారు. 2014లో వచ్చిన తెలంగాణలో ప్రజలు ఆశీర్వదించి అధికారమిస్తే ప్రజల జీవితాల్లో మార్పు కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు కేసీఆర్ తెలిపారు. మిషన్ భగీరథతో అన్ని వర్గాల ప్రజలకు తాగునీరు, తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తిని 7 వేల నుంచి 20 వేల మెగావాట్లకు పెంచి 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశామని చెప్పారు. రైతుబంధు, దళిత బంధు తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చినట్టు వివరించారు. బీఆర్ఎస్ ను ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీ అర్రాస్ పాట పాడినట్టు 6 గ్యారంటీలు, 420 హామీలంటూ అన్ని వర్గాల ప్రజలను వంచించిందని కేసీఆర్ దుయ్యబట్టారు. రైతులు పొలాలు ఎండిపోతున్నాయి, కనీసం సమయానికి యూరియా కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ ఏమైంది? అని ప్రశ్నించారు. నోటికొచ్చిన మాటలు అమలుకాని హామీలతో కాంగ్రెస్ ఊదరగొట్టినా బీఆర్ఎస్ 1.7 శాతం స్వల్ప ఓట్లతో ఓడిపోయిందని తెలిపారు. కొత్త ప్రభుత్వానికి పని చేసేందుకు అవకాశమివ్వాలనీ వేచి చూస్తే, చిల్లర మాటలు తప్ప నిర్మాణాత్మక కార్యక్రమం ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. పొదరిల్లులాగా తెలంగాణను మార్చి కడుపులో సల్ల కదలకుండా రైతులు బాగుండేలా చేసి అప్పగిస్తే యూరియా ఇవ్వడం చాతగానిది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎందుకు దిగజారింది? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్, రైతుల భూముల ధరలు తగ్గాయనీ, మక్కలు కొనకుండా బోనస్ అంటూ బోగస్ మాటలు మాట్లాడుతున్నారనీ, చేనేత కార్మికుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని విమర్శించారు. "పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటున్నావ్. నువ్వు ఎంత మొత్తుకున్నా కేసీఆర్ చావడుడ." అని కాంగ్రెస్ నేతల విమర్శలపై స్పందించారు.

ఉద్యోగులకు 72 శాతం పీఆర్సీని బీఆర్ఎస్ ఇస్తే, ఉద్యోగులు తాము పొదుపు చేసుకున్న డబ్బులను కూడా రిటైర్మెంట్ తర్వాత కాంగ్రెస్ సర్కార్ ఇవ్వడం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే వాటికి బకాయిలు పెట్టి విద్యార్థులను వేధిస్తున్నదని విమర్శించారు. స్కాంలతో సింగరేణిని నాశనం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ హయంలో మున్సిపాల్టీలు మురికికూపాలుగా మారాయని దుయ్యబట్టారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే పూర్తి చేయడం లేదన్నారు. సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు సభాధ్యక్షత వహించిన సభలో మండలి విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, ఎల్ రమణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్లొస్తారో చూస్తాం..

**మొదటిపేజీ తరువాయి**

ఎవరడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాండభారీ మెజార్టీతో మువ్వన్నెల జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లిలో నిర్వహించిన 'ప్రజాపాలన-రైతు ఉత్సవాల' బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సభావేదిక నుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పైనా, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆనాడు డీఎస్, వైఎస్ జోడెద్దుల్లా పని చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. అదే మాదిరిగా పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు కార్యకర్తల సహకారంతో తాను రెండోసారి పార్టీని అధికారంలోకి తీసుకొస్తానని వ్యాఖ్యానించారు. తద్వారా చరిత్రను తిరగరాస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ ఓటమి తప్పదని, అది జగిత్యాలతోనే ప్రారంభమవుతుందని హెచ్చరించారు. ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని గుర్తు చేశారు. చివరికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కేసీఆర్‌కు ఘోరీ కట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ ఘోరీ మీద కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 21 ఏప్రిల్ 2026

# జిహెచ్ఎంసిలో కార్మిక చట్టాలు అమలు కాకపోవడం అన్యాయం




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
జిహెచ్ఎంసి లో పనిచేయుచున్న దాదాపు 50 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు కాక పోవటం తీవ్ర అన్యాయమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. నేడు జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ప్రధాన కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎం నరసింహ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం జిహెచ్ఎంసి ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచడం జరిగిందని నాటి నుంచి నేటి వరకు జీతాలు పెంచకపోవడం వలన కాంట్రాక్ట్ కార్మికులు పెరుగుతున్నటువంటి నిత్యవసర వస్తువుల ధరలను తట్టుకోలేక, ఇంటికిరాయిలు, పిల్లల ఫీజులకు వస్తున్నటువంటి జీతం ఏమాత్రం సరిపోక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తక్షణం వీరి జీవితం రూపాయలు 26 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు.
రాష్ట్ర రాజధాని లో ఉన్నటువంటి కార్మికులు కనీస వేతనాలకు,కార్మిక చట్టాలకు సైతం దూరంగా ఉన్నారని వారు విమర్శించారు. కాంట్రాక్ట్ చట్టం ప్రకారం నాలుగు పండగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, 20 రోజుల పనికి ఒకరోజు వేతనంతో కూడిన ఆర్జిత సెలవు మొత్తం సంవత్సరానికి 23 లీవులు అమలు చేయాల్సి ఉన్న వాటిని కూడా అమలు చేయకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ప్రజానీకం సంఖ్య,బిల్డింగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచకపోవడం వలన కార్మికులపై పని భారం పడుతున్నదని, చనిపోయిన కార్మికుల స్థానంలో కూడా వారి కుటుంబీకుల్ని తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు విమర్శించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి వెంకటయ్య మాట్లాడుతూ, ఎంటమాలజీ విభాగంలో పనిచేయుచున్న కార్మికులకు ఎండల దృష్ట్యా పని గంటలను తగ్గించాలని, కరోనా సమయంలో నియమితులైన ఎంటమాలజీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు,పీఎఫ్ లను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.
జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సంవత్సరానికి 23 లీవులు ఇచ్చేందుకు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ఎస్బిఐ ద్వారా 30 లక్షల ఇన్సూరెన్స్ ఇచ్చేందుకు, కార్మికుల జీతాలు పెంపుకై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్ ఉప ప్రధాన కార్యదర్శి జి. నరసయ్యలు ప్రసంగించగా కార్మికులు ఎల్ రవికుమార్,విశ్వ ప్రసాద్,సత్తార్, భూమేష్,సత్య, కొండల్,విక్రమ్, పరశురాం, కళ్యాణ్,ధర్మపురి, స్వప్న, మహబూబా, సోమయ్య, సోమనాథ్,ఇంద్ర, శ్రీను,ఉపేందర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి తీవ్రతకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి





## కలెక్టర్ సి.నారాయణరెడ్డి..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండ తీవ్రత ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారము జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్వేవ్) నేపథ్యంలో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రత (హీట్వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు తరచుగా నీరు,మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు,వృద్ధులు అదేవిదంగా గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హీట్వేవ్ ప్రభావం వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, చెమటలు ఎక్కువగా పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. కూలీలు, కార్మికులు ఉదయం అలాగే సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారి తగిన చర్యలు తీసుకోవాలని , బస్టాండ్,రైల్వే స్టేషన్ ల దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ,వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో షెడ్డు, తాగునీరు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారికి సూచించారు. జిల్లాలోనీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలని,ప్రైవేట్ హాస్పటలలో డాక్టర్లు సిబ్బంది మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వేసవి కాలమైనందున అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
ఈ సమావేశములో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, వీఆర్వో సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి రెడ్డి కలెక్టరేట్ కార్యాలయం లో ప్రజావాణికి 48 ఫిర్యాదులు..





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ08 ,ఇతర శాఖలు -40, మొత్తం 48 దరఖస్తులు అందాయి.
అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి(రెవెన్యూ),జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):** సంజీవరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య అన్నారు. గత 19 ఏండ్లుగా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ మెదక్ పరిధిలో ఆరోగ్య మిత్రాగా విధులు నిర్వహిస్తున్న సంజీవరెడ్డి ఇటీవల హార్ట్ ఎటాక్ తో చనిపోవడంతో వారి కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉంది. దాదాపు రెండు దశాబ్దాలుగా పేద ప్రజలకు ఆరోగ్యశ్రీలో సేవలందించిన సంజీవరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ తక్షణమే స్పందించి ఆదుకోవాలన్నారు. వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ నుండి 92 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, సురేష్,మెదక్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హిమగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

# కొందుర్గు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు ప్రభుత్వ ఆసుపత్రి తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం. జీతాలేమో ఇక్కడ తీసుకుంటున్నారు. పనేమో మరోచోట చేస్తున్నారు. విధుల్లో ఉండాల్సిన సిబ్బంది పరస్పర అవగాహనతో బయటికి వెళ్ళిపోతున్నారు. ఔట్ పేషెంట్స్ రికార్డు చూస్తే చాలా ఘోరంగా ఉంది. ఇదేనా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరు.? అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వైద్యశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కొందుర్గు మండలంలో పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం తర్వాత పీహెచ్సీలో 19 మంది విధుల్లో ఉన్నట్టు రిజిస్టర్ రికార్డు ఉందని అయితే కేవలం 5 మంది మాత్రమే ఇక్కడ ఉన్నారని మిగతా సిబ్బంది డ్యూటీలో ఎందుకు లేరు అని ఎమ్మెల్యే శంకర్ డ్యూటీ డాక్టర్ అమృతా జోసఫ్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని పిలిచి వారి గురించి ఎమ్మెల్యే శంకర్ ఆరా తీశారు. మిగతా సిబ్బంది ఎక్కడికి వెళ్ళిపోయారని ప్రశ్నించారు. మీలో మీరు ఒప్పందంతో ఉన్నారా ఈ పద్ధతి బాగోలేదు. అని డ్యూటీ డాక్టర్ ను మందలించారు. మరో డాక్టర్ ఎక్కడ అని ప్రశ్నించగా ఆమె షాబాద్ లో డిప్యూటేషన్ కింద వెళ్లిందని చెప్పారు. జీతాలు ఇక్కడ తీసుకొని సేవలు ఆ ఊరిలో అందిస్తారా ? మరి మన వద్ద ఉన్నవారు ప్రజలు కార వారికి సేవలు అవసరం లేదా అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం పద్ధతి డిప్యూటేషన్ క్యాన్సల్ చేయండి అని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. వెంటనే రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లలితతో ఫోన్లో మాట్లాడారు. ఇక్కడ నిర్వహణ తీరు బాగోలేదని రెండు రోజుల్లో ఇక్కడ విచారణ జరిపి నివేదిక అందించాలని ఆమెను ఆదేశించారు. అవుట్ పేషంట్స్ రికార్డు చూస్తే బాగోలేదని కేవలం 25 నుండి 30 మంది వస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయని ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున సేవలందిస్తుంటే ఔట్ పేషంట్ సంఖ్య ఎందుకు పడిపోయిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ పద్ధతి బాగోలేదని ఇక్కడ నిర్వహణ తీరును వెంటనే గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా అధికారికి సూచించారు. వెంటనే ఇక్కడ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నివేదిక అందజేయాలని ఒకవేళ తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే పరిస్థితి మరోలా ఉంటుందని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి,స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ నందు ఉన్న శ్రీ అభయంజనేయ స్వామి దేవాలయం నందు నూతన ధ్వజస్తంభం,శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి మరియు పలువురు భారస నాయకులు,దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్ నగర్ తాలూకా నూతన టీఎన్జీవో అధ్యక్షత కార్యదర్శులుగా ఎన్నికైన జక్కుల శ్రీనివాస్,పోలే శ్రీహరి లను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు మరియు ప్రజలకు వారధిగా ఉండి ఎల్లవేళలా సేవలందించాలని ఆకాంక్షించారు.వీరు మునుముందు ప్రజా జీవితంలో మరెన్నో పదవులను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ తాలూకా అధ్యక్షుడు ఎం జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్,తాలూకా కన్వీనర్ నక్క బాలరాజ్,ట్రెజరర్ గొర్ల రాము,సిఐటియు రాజు నాయక్, బాదేపల్లి సిద్ధార్థ,యుటిఎఫ్ బిజిలి సత్యం,భీష్వ కృష్ణయ్య,బెన్నూరి రమేష్,మందారం నరసింహులు, బూర్గుల రఘు,రవీందర్,ఆర్టీసీ అర్జున్ కుమార్,ఆర్టీసీ నర్సింలు, చంద్రకాంత్,సుధాకర్ గౌడ్,రాజు గౌడ్,శ్రీను,కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీర శైవ సమాజం బసవేశ్వర జయంతి వేడుకల కు హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**



సమాజంలో కులవ్యవస్థ,వర్ణవివక్ష,లింగ వివక్షలను గట్టిగా వ్యతిరేకించిన అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు అని ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొనియాడారు.
సోమవారం రోజు వనస్థలిపురంలోని సంపూర్ణ డబల్ బెడ్ రూమ్ వద్ద వనస్థలిపురం వీరశైవ లింగయత్ సమాజం అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వారి 893వ జయంతి ఉత్సవాల సందర్భంగా బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, వారు 1134 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడిలో మాదిరాజు,మాదలంబిక దంపతులకు బసవేశ్వరుడు జన్మించారని తెలిపారు.వేద పండితుల కుటుంబంలో జన్మించిన ఆయన,కళ్యాణ రాజధానిలో ప్రధానమంత్రిగా పనిచేసి సమాజ సేవలో విశేష పాత్ర పోషించారని చెప్పారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బసవేశ్వరుడు చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.చిన్ననాటి నుంచే సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని,అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు.వీరశైవ ధర్మాన్ని ప్రచారం చేసి,మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్,కిరణ్ నాయకులు సంఘ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడ్డపోతారం పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

### ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలుడు

**సంగారెడ్డి,ఏప్రిల్20(ప్రజావినికిడి):**



సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉన్న ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో అకస్మాత్తుగా రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనతో ఒక్కసారిగా మంటలు పరిసర ప్రాంతాలను ఆవరించాయి. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దట్టమైన పొగ పరిశ్రమ పరిసరాల్లో వ్యాపించింది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పలు ్ర÷ర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. పేలుడు కారణంగా ఎవరైనా గాయపడినారా లేదా అన్నది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పేలుడు ఎలా జరిగింది, రియాక్టర్లో ఏవైనా సాంకేతిక లోపాలున్నాయా అనే దానిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అనే అంశంపైనా కూడా విచారణ జరుగుతోంది. ఈ ఘటనతో గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

### సైబరాబాద్ సిపి రమేశ్ ఉత్తర్వులు

**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజావినికిడి)::** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ సీపీ రమేశ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్, తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ పరీక్షల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతని పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో గుమిగూడటానికి నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా గూడటం నిషేధమని తెలిపారు. పరీక్షా కేంద్రాల దగ్గర వందమీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమలు అవుతాయని వెల్లడించారు. పోలీస్, సైనిక సిబ్బంది, హోం గార్డులకు
ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉంటుందని అన్నారు. విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విధులకు అనుమతి ఉంటుందని, అలాగే అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ రమేశ్ స్పష్టం చేశారు.

# షాద్ నగర్ పట్టణం 9వ వార్డులో ఘనంగా బసవేశ్వర 893 వ జయంతి వేడుకలు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
భూమండలంలోని మానవులంతా ఒకటేనని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి బసవేశ్వర భగవానుడు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ లు అన్నారు. బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషి సమాజం మరువలేనిదని అన్నారు.బుధవారం షాద్ నగర్ పట్టణంలో 9వ వార్డులో గల మల్లికార్జున కాలనీలో మహాత్మా బసవేశ్వర 893వ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. .లింగవివక్షతను సమూలంగా వ్యతి రేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు.లింగాయత ధర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాథలను అవగతం చేసుకున్న మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వీరశైవ సమాజం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ ప్యాట అశోక్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,కౌన్సిలర్లు కొప్పునూరి ప్రవీణ్, పెంటయ్య, నాయకులు మార్గం రాజేష్,పట్వారి శ్రవణ్ కుమార్,సంతోష్,అగ్గనూర్ రవితేజ,సాయి కుమార్, విశ్వనాద్,లింగప్ప, మల్లిఖార్జునప్ప, కిషోర్, లింగప్ప,సాయి కుమార్,ప్రదీప్, మాధవలు, మహేష్, రమేష్,కొట్టే ఆనంద్ కుమార్,జమాల్పూర్ చందు, కుమార్,గంగమోని సత్తయ్య,దశివ కుమార్,అనిల్ శరణప్ప రేణుకాంత్,శివ, కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

# జాకారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం సందర్భంగా లబ్ది దారుల ఆనందం





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో మా పేదల పాలిట ఇల్లు ఇచ్చిన దేవుడు సీఎం రేవంత్ రెడ్డి.. మమ్మల్ని బట్టలు పెట్టి ఆశీర్వదించిన మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంటూ.. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు గృహ ప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రావడంతో సంబరపడ్డ లబ్ధిదారులు. నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరిగుడ మండల పరిధిలోని జాకారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరై నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఐదు మంది లబ్ధిదారుల గృహప్రవేశానికి సర్పంచ్ నాయినోనీ పల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు నిర్మించుకున్న ప్రతి పనికి డబ్బులు పడడంతో ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నమని సంతోషం వ్యక్తం చేశారు.ఇల్లు లేని మాకు ఇల్లు నిర్మాణానికి కృషిచేసిన మీకందరికీ ధన్యవాదాలు అంటూ లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

### బస్సు షెల్టర్ ప్రారంభం

జాకారం బస్టాండ్ లో దాత కేకే కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బస్సు షెల్టర్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. సర్పంచులందరితో కలిసి బస్టాండ్ లో కూర్చొని సంతోషం వ్యక్తం చేశారు.

### పిల్లలకు క్రికెట్ కిట్టు

జాకారం గ్రామంలో గృహప్రవేశా ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కొంతమంది గ్రామ పిల్లలు నమస్కారం చెప్పి మాకు క్రికెట్ కిట్టు కావాలని అడిగారు.. దీంతో వెంటనే ఆయన స్పందించి క్రికెట్ కిట్టు ఇప్పిస్తానని చెప్పారు.దీంతో పిల్లలు సంబరపడ్డారు.

### ఇందిరమ్మ ఇండ్లు అడిగిన మహిళలు

జాకారం గ్రామంలో మొదటి విడత ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తయిన సందర్భంలో పలువురు మహిళలు ఎమ్మెల్యేకు మాకు ఇల్లు కావాలంటూ విన్నవించుకున్నారు. వెంటనే సంబంధిత ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ను ఎమ్మెల్యే పిలిచి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని ఎక్కడ బెంగ పడాల్సిన అవసరం లేదని వెంటనే వ్యక్తిగత సహాయకుడును పిలిచి ఇల్లు కావాలన్న వారి పేర్లు నమోదు చేసుకోవాలని.. తప్పకుండా మంజూరు చేస్తామన్నారు.

### గిరిజన తండాలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

వాచ్యతండ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమి పూజ చేశారు.మరో ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశంలో పాల్గొన్నారు.

### త్రాగునీటి ఇబ్బందులు తీర్చాలని గిరిజనుల వినతి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వచ్చతండా పరిధిలో నీటి ఇబ్బందులు ఉన్నాయని బోరు మంజూరు చేయాలని పలువురు గిరిజనులు కోరారు.దీంతో ఎమ్మెల్యే స్పందించి అనువైన ప్లేస్ చూడాలని బోరు అవసరమైతే వేయిస్తానని మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడతానని అన్నారు.గత పాలకులు ఇంటింటికి నీళ్ళు ఇచ్చామని గొప్పలు చెప్పారు కానీ ఎక్కడ అది అమలుకు సాధ్యం కాలేదని అన్నారు. పలువురు గిరిజనులు మిషన్ భగీరథ నీళ్లే రావడం లేదంటూ మీరు తప్పకుండా మాకు నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యే ను వేడుకున్నారు.
అక్కడే ఉన్న సర్పంచ్ రవి నాయక్ తో ఎమ్మెల్యే మాట్లాడి సమస్య తీర్చుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు,కొందుర్గు అధ్యక్షుడు కృష్ణారెడ్డి,కేకే కృష్ణ,జితేందర్ రెడ్డి,మల్లేష్ గౌడ్, సర్పంచులు జాకారం చంద్రశేఖర్, తూపల్లి రామచంద్రయ్య, కస్లాబాద్ కుమార్,గాలి గూడెం స్వప్నసత్యం ముదిరాజ్,ధర్మ తండా చందు నాయక్,గుర్రంపల్లి జంగయ్య,తుమ్మలపల్లి సనాసలీం,వనంపల్లి అరుణ యాదయ్య,లచ్చంపేట సునీత రాములు,రావిరాల నీలయ్య, మాజీ సర్పంచ్లు బాలరాజ్, శివమౌళి,గోపాల్,పాలమూరు యాదయ్య,నాయకులు సత్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు,
పిట్ట రజిత,గోపాల్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, సలీం,మల్లేష్,డీలర్ రవి,వెంకట నరసింహారెడ్డి,కుమార్, రామకృష్ణ,సురేందర్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జిపై హిట్ అండ్ రన్

### బెంజ్ కారు ఢీకొని వ్యక్తి మృతి

**హైదరాబాద్,ఏప్రిల్20(ప్రజావినికిడి):**హైదరాబాద్ లోని మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదం కలకలం రేపింది. అతివేగంగా వచ్చిన ఓ మెర్సిడెస్ బెంజ్ కారు ఢీకొనడంతో శ్యామ్ రాజ్ (32) అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. జూబ్లీ హిల్స్ నుంచి ఐకియా వైపు వస్తున్న వెస్ట్ బెంగాల్ రిజిస్ట్రేషన్ కలిగిన బెంజ్ కారు బ్రిడ్జిపై ఆగి ఉన్న శ్యామ్ రాజ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని



సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదం అనంతరం కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనలో కారు ఇంజన్ భాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం కారును కొంత దూరం తీసుకెళ్లి అదే కేబుల్ బ్రిడ్జిపై పార్క్ చేసి, డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి అక్కడి నుంచి తప్పించుకున్నారు. ప్రమాదం సమయంలో కారులో ఇద్దరు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

# భూ రికార్డుల సవరణకు లక్షన్నర లంచం

## ఏసిబికి చిక్కిన వీఆర్వో



**అనకాపల్లి,ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):** అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో భూమి రికార్డుల సవరణ కోసం లంచం డిమాండ్ చేసిన వీఆర్వో పోతల శంకర్‌రావు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఒక రైతు తన భూమి రికార్డుల్లో పేరు మార్పు చేసి, ఎల్పీఎం జారీ చేయించుకోవడానికి వీఆర్వోను సంప్రదించారు. ఈ పని చేయడానికి వీఆర్వో శంకర్‌రావు రూ. 1.50 లక్షల లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. బాధితుడి నుంచి వీఆర్వో నగదు తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. వీఆర్వో శంకర్‌రావుకు గతంలో కూడా అవినీతి మరకలు ఉన్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. గతంలోనూ అతనిపై పలు అవినీతి ఆరోపణలు రావడంతో ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకుందని అధికారులు వెల్లడించారు. అయినప్పటికీ అతని తీరు మారలేదని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ హర్షిణి ప్రజలకు పలు సూచనలు చేశారు: ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా పని కోసం లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి అవినీతిపై ఫిర్యాదు చేస్తేనే వ్యవస్థలో మార్పు వస్తుందని, బాధితులు నేరుగా ఏసీబీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లంచం తీసుకోవడం, ఇవ్వడం రెండూ నేరమేనని, అవినీతికి పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. భూమి సమస్యలతో సతమతమవుతున్న సామాన్య రైతులను పీడించే ఇలాంటి అధికారులపై ఏసీబీ దాడులు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కొల్లేరు అభయారణ్యం పరిధి 20వేల ఎకరాలు తగ్గింపు

## సరిహద్దుల మార్పులపై కేంద్రానికి ప్రభుత్వం లేఖ

**అమరావతి, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం సరిహద్దుల మార్పులపై కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధిని సుమారు 20,000 ఎకరాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు కొల్లేరు సరిహద్దుల హేతుబద్ధీకరణపై కేంద్ర సాధికార కమిటీకి లేఖ పంపింది. నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఎన్‌బీడబ్ల్యూఎల్) స్టాండింగ్ కమిటీ 48వ సమావేశం చేసిన సిఫార్సులను అమలు చేయాలని కోరింది. సరిహద్దుల నిర్ణయంపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతతోపాటు శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నట్లు లేఖలో పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి 24న జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో సరిహద్దుల మార్పుపై కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) అనుమతి కోరాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలోనే 2018 నుంచి సరిహద్దుల మార్పుపై ఉన్న స్టేను ఎత్తివేసి, తదుపరి చర్యలకు అనుమతి ఇవ్వాలని సీఈసీకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే లేఖ రాశారు.

# సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలపింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, పెటటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# ప్రారంభానికి ఒకరోజు ముందు రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం

## నేటి ప్రధాని పర్యటనపై అనుమానం



**జైపూర్, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో ఇందులో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది. పెద్ద సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు చేరుకున్నాయి. మంటలను ఆర్పటం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియ రాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పచ్‌పద్ర రిఫైనరీకి 2013 సెప్టెంబర్ 22వ తేదీన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 37,230 కోట్ల రూపాయల వ్యయంతో రిఫైనరీ పనులు మొదలయ్యాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ 2018 జనవరి 16వ తేదీన ప్రాజెక్ట్ పనులను మరోసారి ప్రారంభించారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. భారతదేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఇదే కావటం విశేషం.

# అన్నదానం గొప్పది

## పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

### విజయవాడ పటమటలో అన్నక్యాంటీన్ ప్రారంభం -ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించామన్న చంద్రబాబు






**విజయవాడ,ఏ ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):** ప్రతి ఒక్కరి కడుపు నిండాలని.. ఎవరూ ఆకలిలో ఉండకూడదనేదే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్న ఎన్టీఆర్.. తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాదం కార్యక్రమం స్ఫూర్తితో ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం విజయవాడ పటమటలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు దంపతులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేద వారికి కేవలం దానం చేసినట్లుగా కాకుండా, వారు గౌరవ ప్రదమైన వాతావరణంలో.. శుభ్రమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పొందేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అని చెప్పారు. ?ఇక్కడ ప్రత్యేకమైన క్యాంపస్, కాంపౌండ్ వాల్, పరిశుభ్రమైన వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. కేవలం రూ.5లకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజనం అందిస్తున్నారని వివరించారు. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, రోడ్లు ఊడ్చేవారు, ఇతర సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఫౌండేషన్ వారు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. త్వరలోనే మరో 5 క్యాంటీన్లు ప్రారంభించి.. వాటి సంఖ్యను 274 కు చేర్చనున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో రూ.76 లక్షల వ్యయంతో మూడు పూటలా ఉచిత భోజనం అందించేందుకు ముందుకు వచ్చిన తన సతీమణి నారా భువనేశ్వరిని ఈ సందర్భంగా చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా.. ఒక పూట భోజనం లేదా ఒక రోజు క్యాంటీన్ ఖర్చును భరించడం ద్వారా ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఇది కేవలం ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రజలందరూ ఒక స్ఫూర్తితో కలిసి రావాల్సిన వేదిక ఇది అని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునే కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాల్సి ఉందన్నారు. ఇది కేవలం ఒక పూట ఆహారం అందించడంతో ముగిసిపోయేది కాకూడదని.. ?ప్రజల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. వారిని మనతో సమానంగా అన్ని రంగాల్లో పైకి తీసుకురావాల్సి ఉందని చెప్పారు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానత లను తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే నిజమైన ప్రజాస్వామ్యం, సమాజానికి స్ఫూర్తి కూడా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటేనే 'అన్నపూర్ణ' అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎవరూ కూడా ఆకలితో అలమటించ కూడదన్నారు. గత ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే 'అన్న క్యాంటీన్లను' మూసివేసిందని విమర్శించారు. భోజనం పెట్టే వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం వారి ప్రవర్తనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# తమిళనాడు ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు

**పుట్టినరోజున కృష్ణగిరి జిల్లా తళ్లిలో భారీ బహిరంగ సభ**

**డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ**

**ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు**

**అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు**




**ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తమిళనాడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోమవారం తన 76వ పుట్టినరోజున ఆయన కోయంబత్తూరు, కృష్ణగిరి జిల్లా తళ్లి నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన చంద్రబాబు, డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.తళ్లిలో నిర్వహించిన బహిరంగ సభకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జనం భారీగా తరలిరావడంతో చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు. చంద్రబాబు పుట్టినరోజు కావడంతో కొందరు అభిమానులు, కార్యకర్తలు 'హ్యాపీ బర్త్ డే సీబీఎన్ సర్' అనే ప్లకార్డులు ప్రదర్శించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తమిళనాడులో మార్పు రావాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే సాధ్యమైందని ఆయన ఉదాహరించారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, 21వ తేదీతో ప్రచారం ముగియనుంది. తన పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం మధురై, సాతూర్ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు.




# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

**ప్రజలఆశలపై మట్టి కొట్టారు**

**అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు**

**హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల**



**ఖమ్మం ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే దెబ్బ !

**ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకో వచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్డం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ది చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ది పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు.



సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతరు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్ఎస్ అని గుర్తించాలి.

# వాతావరణం అనుకూలించక సమస్య

## హుబ్లీ వెళ్లాల్సిన విమానం బెంగళూరుకు మళ్లింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**



హైదరాబాద్ నుంచి హుబ్లీ వెళుతున్న ఫ్లై 91 విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం గాల్లో ఉండగానే సాంకేతిక సమస్య ఎదురైనట్టు అధికారులు వెల్లడించారు. దీంతో విమానాన్ని దారి మళ్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, విమానంలోని ప్రయాణికులంతా సురక్షితంగానే ఉన్నారని తెలిపారు. ఆదివారం రోజు సాంకేతిక సమస్యల వల్ల విమానం మూడు గంటలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనల కు గురయ్యారు. కొందరు భయంతో బిగ్గరగా ఏడుస్తూ, క్షేమంగా కిందకు దిగాలని ప్రార్థనలు చేశారు. ఆదివారం సాయంత్రం 3.30 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి బయల్దేరింది. అది 4.30కి హుబ్లీ చేరుకోవాలి. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో దాన్ని బెంగళూరుకు దారి మళ్లించాల్సి వచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఆ తర్వాత బెంగళూరు నుంచి తిరిగి సాయంత్రం 6.30కు ప్రారంభమైంది. హుబ్లీ చేరుకునేసరికి రాత్రి 11 గంటలు అయ్యింది. 22 మంది ప్యాసింజర్లు సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇదిలాఉండగా, వాతావరణ పరిస్థితుల వల్ల ముంబయి నుంచి కొల్హాపూర్‌కు వెళ్లాల్సిన మరో విమానాన్ని గోవాకు మళ్లించారు. విమానంలో సమస్య ఏం లేదు, ఇందులోని ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని సంబంధిత అధికారులు తెలిపారు.

### గత ఎన్నికల్లో వైసీపీ తరపున ప్రచారం చేశారంటూ వెంకట్రామిరెడ్డిని

# ఉద్యోగం నుంచి తొలగించిన ప్రభుత్వం

**తనను అడ్డగోలుగా డిస్మిస్ చేశారన్న వెంకట్రామిరెడ్డి**

**న్యాయస్థానంలో తేల్చుకుంటానని వెల్లడి**

**వైసీపీకి అనుకూలంగా తాను ప్రచారం చేయలేదని స్పష్టీకరణ**

**అమరావతి, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**



తనను ఉద్యోగం నుంచి తొలగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. ప్రభుత్వం తనను అడ్డగోలుగా డిస్మిస్ చేసిందని, దీనిపై న్యాయస్థానంలో తేల్చుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

గత రెండేళ్లుగా సస్పెన్షన్‌లో ఉన్నానని, తనకు ఇంకా 14 ఏళ్ల సర్వీస్ మిగిలి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఎన్నికల్లో తాను వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేశానన్న ఆరోపణలను ఆయన ఖండించారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు కనీస ఆధారాలు కూడా లేవని... కేవలం ఉద్యోగ సంఘం నాయకుడిగా ప్రశ్నిస్తున్నాననే కారణంతోనే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. 2014-19 మధ్య కాలంలో కూడా పలువురు ప్రభుత్వ ఉద్యోగులు అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారని, కానీ వారిపై ఇలాంటి డిస్మిస్ చర్యలు ఎప్పుడూ తీసుకోలేదని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. కేవలం ఉద్యోగులు ఎవరూ నోరు మెదపకూడదనే భయం సృష్టించేందుకే ప్రభుత్వం ఈ వేటు వేసిందని విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను చట్టపరంగా సవాలు చేస్తానని వెల్లడించారు.

# వెయిట్ లాస్ డ్రగ్స్ తో

## బరువుతో పాటు కండరాలు మాయం..

### అధ్యయనంలో కీలక విషయాలు



**అమరావతి, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**

ఊబకాయం, టైప్ 2 డయాబెటిస్ నియంత్రణలో అద్భుతంగా పనిచేస్తున్నాయంటూ ప్రాచుర్యం పొందిన సెమగ్లూటైడ్, టిర్జెపటైడ్ వంటి ఇంక్రెటిన్ ఆధారిత మందులతో ఊహించని ముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ఈ మందుల వాడకం వల్ల బరువు తగ్గడంతో పాటు కండరాల నష్టం కూడా ఊహించిన దానికంటే చాలా అధికంగా జరుగుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా (యూఎన్‌సీ) స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు గుర్తించారు. ఈ సంచలన అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'అనల్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. యూఎన్‌సీ స్కూల్ ఆఫ్ మెడిసిన్, గిల్లింగ్స్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో ఊబకాయం, పోషకాహార నిపుణుడైన డాక్టర్ జాన్ ఎ. బాట్సిస్ నేతృత్వంలో ఈ పరిశోధన జరిగింది. ఇంక్రెటిన్ మందులకు సంబంధించి గతంలో జరిగిన 19 అధ్యయనాల సమాచారాన్ని విశ్లేషించి వారు ఈ నిర్ధారణకు వచ్చారు. ఈ మందులు వాడిన వారిలో తగ్గిన మొత్తం బరువులో కండర సంబంధిత కణజాలం వాటా ఏకంగా 35% వరకు ఉంటోంది. ఇది సురక్షితమైన పరిమితులను మించిపోయిందని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా ఆహార నియంత్రణ వంటి పద్ధతుల ద్వారా బరువు తగ్గినప్పుడు కండరాల నష్టం 2-10% మధ్య ఉంటే, ఈ మందుల వల్ల అది చాలా ఎక్కువగా నమోదవుతోంది.

**కండరాల నష్టం ఎందుకు జరుగుతుంది?.. పరిణామాలేంటి?**

ఈ మందులు ఆకలిని నియంత్రించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడతాయి. అయితే, దీనివల్ల కేలరీల వినియోగం 16-39% వరకు గణనీయంగా పడిపోతుంది. శరీరానికి శక్తి కోసం కేలరీలు అందని పక్షంలో అది కొవ్వుతో పాటు కండరాల ప్రోటీన్‌ను కూడా విచ్ఛిన్నం చేయడం ప్రారంభిస్తుంది. ముఖ్యంగా వృద్ధుల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరం. కండరాలు బలహీనపడటం వల్ల వారు తేలికగా కిందపడిపోవడం, తీవ్ర గాయాలపాలు కావడం వంటివి జరగవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

"బరువు తగ్గే క్రమంలో కండరాలు కొంతమేర తగ్గడం సహజమే. కానీ, మా అధ్యయనాల్లో ఊహించిన దానికంటే చాలా అధిక స్థాయిలో కండరాల నష్టం జరుగుతున్నట్టు గుర్తించాం. మొత్తం బరువు తగ్గుదలలో కండరాల నష్టం నిష్పత్తిపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి" అని డాక్టర్ బాట్సిస్ వివరించారు.

కండరాల నష్టం వల్ల పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. విశ్రాంతి సమయంలో కూడా కేలరీలను ఖర్చు చేసే కండరాలు తగ్గడంతో జీవక్రియ రేటు మందగిస్తుంది. ఫలితంగా మళ్లీ బరువు పెరిగే ప్రమాదం ఎక్కువ. అంతేగాక నీరసం, బలహీనత పెరిగి రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారుతుంది. కండరాలు బలహీనపడటంతో శరీరానికి స్థిరత్వం తగ్గి గాయాలయ్యే ప్రమాదం పెరుగుతుంది.

# ప్రతీ జిల్లాకు ఐదు చొప్పున పశువసతి గృహాలు..

**పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పశు పోషకులకు ఆర్థిక సాధికారత..**

**పశువసతి కేంద్రానికి రూ. 10 లక్షల అంచనా వ్యయం అరెకరం స్థలం కేటాయింపు..**

**పశుకిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ. 3 లక్షల వరకూ రుణ సదుపాయం..**

**ప్రైవేట్ వడ్డీ రుణభారం నుండి పశు పోషకులకు విముక్తి..**

**పశువసతి గృహాల ద్వారా నిరాశ్రయ పశు వులకు ఆశ్రయం**

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు.**



**అమరావతి, ఏప్రిల్ 20 (ప్రజావినికిడి):**

గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులు పెంచే పశువుల కాపరులకు చేయూతను ఇచ్చేందుకు పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించి జిల్లాకు ఐదేసి చొప్పున నియోజకవర్గాల కేంద్రాలకు సమీపంలో పశువసతి గృహాలను నిర్మించనున్నట్లు అయన చెప్పారు. పశుకిసాన్ క్రెడిట్ కార్డు పొందడానికి రాష్ట్రం లోని స్వంత భూమి కవులు భూమి కలిగిన పశుపోషకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు అర్హులు. పశువుల సంఖ్యను బట్టి ఎలాంటి పూచీకత్తు లేకుండా గరిష్టంగా 3 లక్షల వరకూ రుణసదుపాయం బ్యాంకు నియమ నిబంధనలు అనుసరించి పశుపోషకులు పొందవచ్చునని అయన చెప్పారు. రుణ సదుపాయం పొందగోరు పశు పోషకులు సమీప బ్యాంకు శాఖను సందర్శించి పశుకిసాన్ క్రెడిట్ కార్డు నమూనా దరఖాస్తు ఫారం పొందాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పత్రాలు, పశువుల వివరాలు, పాస్ పోర్టు ఫోటో, పశు వైద్యాధికారి సర్టిఫికెట్ జత చేసి దరఖాస్తు సమర్పించవలసి ఉంటుందని ఆయన చెప్పారు. రుణ సదుపాయం పొందిన రైతులు పశువుల దాణా కొనుగోలు, మెరుగైన పశువుల యాజమాన్యం వంటివి అందించడానికి ఎక్కువ వీలు సమర్థత కలుగుతుందన్నారు. ఎటువంటి పూచీకత్తు లేకుండా 7 శాతం వడ్డీతో ఋణం అందించడం జరుగుతుందన్నారు. సంవత్సరం లోపున ఋణం తిరిగి చెల్లిస్తే మూడు శాతం వడ్డీ రాయితీ పొందవచ్చునని ఆయన తెలిపారు. రాష్ట్రం లోని పశుపోషకులు అందరూ అవగాహనా పెంచుకుని ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు పొందకుండా ప్రభుత్వం వారు అతి తక్కువ వడ్డీకి అందిస్తున్న పశుకిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పశు వుల కొనుగోలు దాణా సౌకర్యం మెరుగైన పశుయజ మాన్యం చేపట్టి ఆర్థిక స్వావలంబన పొందాలని జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తొలిమెట్టుగా నిలవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు ఈ సందర్భంగా కోరారు. పశువసతి గృహాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెవెన్యూ శాఖ ద్వారా కేటాయిస్తామన్నారు. నిర్మాణ బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తుందని చెప్పారు. పశువులకు వైద్య సేవలు అందించే బాధ్యత పశు సంవర్ధక శాఖ చేస్తుందని వసతి గృహాల రోజువారీ నిర్వహణను స్వయం సహాయక సంఘాలు చేపడతాయని అయన చెప్పారు. రాష్ట్రం లోని జంతు అభిమానులు, జంతు సంక్షేమ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ పథకం విజయవంతం కావడానికి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్క పశువసతి గృహంలో 20 నుండి 25 పెద్ద పశువులకు నివాస సౌకర్యం కల్పించనున్నారు. మిగులు స్థలంలో పశువుల మేత కొరకు గడ్డి సాగు పశువులకు త్రాగునీరు ఏర్పాటు చేస్తారని అయన చెప్పారు. ఒక్క వసతి గృహం నిర్మాణానికి రూ. 10 లక్షలు అంచనా వ్యయం చేశామని అరెకరం స్థలం కేటాయింపు చేశామని చెప్పారు. తప్పిపోయిన పశువులు, పట్టుబడిన పశు వులు, నిరాదరణ పశువులు, అనాధ పశువులు రద్దీగా ఉండే ప్రాంతాలలో తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందిని కలగజేయడం చేస్తున్నాయని చెప్పారు. వసతి గృహాల ద్వారా నిరాశ్రయ పశువులకు ఆశ్రయం పోషణ వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో నిర్ణీత లక్ష్యం మేరకు 2027 మార్చి 31వ తేదీ నాటికి పశు వసతి గృహాల నిర్మాణాలు పూర్తి చేయాల్సిందిగా సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చామని అయన చెప్పారు. దేశంలో పశువుల వృద్ధి ద్వారా మెరుగైన ఆదాయం సాధించవచ్చున్నారు. అందులకు పశుసంవర్ధక శాఖ ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి రాయితీలు అందిస్తున్నదని ఆయన చెప్పారు. పశువుల కాపరులు, పాలేర్లు, పశువుల పోషకులు ఈ పథకాలను వినియోగించుకోవాలని అప్పుడు ఎంతో మేలు కలిగి పశువుల యాజమాన్యం తేలిక అవుతుందని సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు ఈ సందర్భంగా పశు వుల కాపరులకు సూచనలు చేశారు.

# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!



పంజాబ్ కింగ్స్ ) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) భారీ ప్రమోషన్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ అటు కెప్టెన్‌గా.. ఇటు ఆటగాడిగా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. మూడు వేర్వేరు ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఫైనల్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ అయ్యర్ సత్తా చాటుతున్నాడు. అతని సారథ్యంలో పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 6 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే అయ్యర్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రస్తుత టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గతేడాదిగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతో అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.వచ్చే ఏడాది టీమిండియాకు బిజీ షెడ్యూల్ ఉంది. వన్డే ప్రపంచకప్ 2027తో పాటు ఆసియా గేమ్స్, భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్‌లు ఏకకాలంలో జరగనున్నాయి. దాంతో రెండు వేర్వేరు టీ20 టీమ్స్‌ను సిద్దం చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ క్రమంలోనే చాలా మంది ఆటగాళ్లకు భారత జట్టు తరఫున అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ వయస్సు పెరుగుతుండటంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం మరొక కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవడానికి కూడా ఇదే మంచి అవకాశమని బీసీసీఐ భావిస్తోంది. ఆసియా గేమ్స్, భారత్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనున్నాయి. అందుకే రెండు వేర్వేరు టీ20 జట్లు ఆడేలా మేం ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం ఇప్పటి నుంచే 30-35 మంది క్రికెటర్ల బృందాన్ని అందుబాటులో ఉంచుకోవడం ముఖ్యం. అప్‌కమింగ్ ఐర్లాండ్ టూర్‌తో పాటు యూకే పర్యటనలకు సాధారణంగా వెళ్లే దానికంటే ఎక్కువ మంది ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. ఇదే విధానం ఆసియా క్రీడలకు కూడా కొనసాగుతుంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు ప్రియాంశ్ ఆర్య, అనుకుల్ రాయ్, శశాంక్ సింగ్, అంగ్‌క్రిష్ రఘు వంశీలకు టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు.

# అర్ష్‌దీప్ సింగ్‌ను హగ్ చేసుకున్న ప్రీతి జింటా



ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. ఈ విజయం తర్వాత మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆ జట్టు సహ యజమాని ప్రీతి జింటా మధ్య జరిగిన ఓ ఆత్మీయ సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో వచ్చిన ప్రీతి జింటా.. తన జట్టు ఆటగాళ్లను అభినందిస్తూ ఉత్సాహపరిచారు. ఈక్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌ను చూసిన ప్రీతి.. తన సంతోషాన్ని ఆపుకోలేక అతడిని ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఈ తరుణంలో అర్ష్ దీప్ సింగ్ ఎగిరి గంతేయడంతో అక్కడ ఉన్న జట్టు సభ్యులతో పాటు ప్రీతి జింటా కూడా ఆశ్చర్యపోయింది. అర్ష్‌దీప్ కూడా తన యజమాని అభినందనలకు ఎంతో ఉత్సాహంగా స్పందించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ అనుబంధం, గౌరవం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ వీడియోలో పంజాబ్ కింగ్స్ జట్టు సభ్యులందరూ కలిసి విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడం కనిపిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్ తనదైన శైలిలో చిందులు వేస్తూ, చేతులెత్తి గెలుపు కేకలు వేస్తూ కెమెరాకు చిక్కాడు. పంజాబ్ జట్టు యాజమాన్యం, ఆటగాళ్ల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణమే వారి విజయాల రహస్యమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్న పంజాబ్ కింగ్స్.. ఇదే ఊపుతో ముందుకు సాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రీతి జింటా తన జట్టుకు అందించే నైతిక మద్దతు, ఆటగాళ్లలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని ఈ వైరల్ వీడియో ద్వారా మరోసారి స్పష్టమైంది.

## సునీల్ నరైన్‌ను ఉతికేశాడు



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అరాచకం సృష్టిస్తున్నాడు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ సంచలనం సృష్టించిన రికార్డు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. కేవలం 28 బంతుల్లో 46 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కూడా సాధ్యం కాని రీతిలో సునీల్ నరైన్‌ను ఉతికేశాడు.సాధారణంగా ఐపీఎల్‌లో సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే ప్రపంచ స్థాయి బ్యాటర్లు కూడా వణికిపోతుంటారు. విరాట్ కోహ్లీ 17 ఇన్నింగ్స్‌ల్లో, రోహిత్ శర్మ 22 ఇన్నింగ్స్‌ల్లో సునీల్ నరైన్ బౌలింగ్‌లో కేవలం రెండేసి సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. కానీ 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన కెరీర్లో సునీల్ నరైన్‌ను ఎదుర్కొన్న మొదటి ఇన్నింగ్స్‌లోనే.. అది కూడా ఎదుర్కొన్న రెండో బంతికే భారీ సిక్సర్ బాదాడు. దిగ్గజాలకు ఏళ్ల సమయం పట్టిన పనిని.. ఈ 15 ఏళ్ల కుర్రాడు సెకన్ల వ్యవధిలో పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ సూర్యవంశీ తన ముందు ఎంతటి బౌలర్ ఉన్నా సరే.. ఎదుర్కొన్న మొదటి బంతికే బౌండరీ బాదడం అతడి స్టైల్. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, మహ్మద్ సిరాజ్ వంటి అంతర్జాతీయ స్టార్లు వేసిన తొలి బంతినే ఫోర్ లేదా సిక్సర్‌గా మలచి తన భయం లేని తత్వాన్ని చాటుకున్నాడు.

# రియాన్ పరాగ్ బుర్ర లేని ఆలోచనలు

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. రాజస్థాన్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతున్న తరుణంలో ఆ జట్టు కెప్టెన్ నిర్ణయాలపై అశ్విన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గత రెండు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ ఓటమికి రియాన్ పరాగ్ అనుసరించిన వ్యూహాలే కారణమని అశ్విన్ విశ్లేషించాడు. ముఖ్యంగా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను రియాన్ పరాగ్ వినియోగించుకుంటున్న తీరును ఆయన తప్పుబట్టాడు. జడేజా వంటి ప్రపంచ స్థాయి బౌలర్‌పై కెప్టెన్‌కు నమ్మకం లేకపోవడం రాజస్థాన్ పాలిట శాపంగా మారిందని అశ్విన్ పేర్కొన్నాడు. కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. కేవలం 3 ఓవర్లలో 8 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాడు. రవీంద్ర జడేజా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ.. అతనికి తన కోటాలోని నాలుగో ఓవర్ వేసే అవకాశం ఇవ్వకపోవడం అశ్విన్‌ను ఆశ్చర్యపరిచింది. క్రీజులో ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారనే కారణంతో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అయిన రవీంద్ర జడేజాను పక్కన పెట్టడం రియాన్ పరాగ్ చేసిన అతిపెద్ద తప్పు అని అశ్విన్ విమర్శించాడు. "డేటా, గణాంకాలను చూడటం మంచిదే కానీ, మ్యాచ్ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. జడేజా ఇప్పటికే అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు, కేవలం బ్యాటర్లు ఎడమచేతి వాటం వారనే ఒకే ఒక్క కారణంతో అతనికి బౌలింగ్ ఇవ్వకపోవడం పరాగ్ అపరిపక్వతను సూచిస్తుంది. జడేజా కంటే తానూ లేదా రవి బిష్ణోయ్ మెరుగ్గా బౌలింగ్ చేయగలనని పరాగ్ అనుకోవడం హాస్యాస్పదం" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఎద్దేవా చేశాడు. ఇలాంటి నిర్ణయాలు బౌలింగ్ యూనిట్ మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు.అనుభవం లేని బ్రిజేష్ శర్మకు 18వ, 20వ ఓవర్లు ఇవ్వడాన్ని కూడా అశ్విన్ తప్పుబట్టాడు. క్లిష్ట పరిస్థితుల్లో అంతర్జాతీయ అనుభవం ఉన్న జడేజాకు అవకాశం ఇచ్చి ఉంటే మ్యాచ్ ఫలితం రాజస్థాన్‌కు అనుకూలంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. "బ్యాటర్ల విషయంలో ఇలాంటి వివక్ష చూపిస్తారా ఫామ్‌లో లేకపోయినా కీలక బ్యాటర్లను బ్యాటింగ్‌కు పంపకుండా ఉంటారా మరి బౌలర్ల విషయంలోనే ఎందుకు ఈ నిబంధనలు" అని అశ్విన్ ఘాటుగా ప్రశ్నించాడు. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఆటగాళ్ల ప్రతిభ, అనుభవంపై నమ్మకం ఉంచాలని అశ్విన్ హితవు పలికాడు.

# రహానే ఖాతాలో చెత్త రికార్డు..



అజింక్య రహానే సారథ్యంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2026లో ఎట్టకేలకు తమ మొదటి విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ కెప్టెన్ రహానే, టిమ్ సీఫెర్ట్ రూపంలో ఇద్దరు ఓపెనర్లు ఖాతా కూడా తెరవలేకపోయారు. 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కోల్‌కతా కష్టాల్లో పడింది. అయితే రింకూ సింగ్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కోల్‌కతాను ఓడిపోయే మ్యాచ్‌లో గెలిపించి తొలి విజయాన్ని అందించింది. కానీ ఈ మ్యాచ్‌లో రహానే పేరిట ఒక దారుణమైన రికార్డు నమోదైంది. ఓవైపు జట్టు వరుస ఓటములు, మరోవైపు బ్యాటర్‌గా సైతం రహానే విఫలం కావడం విమర్శలకు దారితీస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్‌గా నిలిచాడు. రహానే ఇప్పటి వరకు మొత్తం 12 సార్లు డక్ అవుట్ అయ్యారు. దీనికి ముందు మ్యాచ్‌లో ఆయన 11 సార్లు ఓపెనర్‌గా సున్నాకే అవుట్ అయి, పార్థివ్ పటేల్ రికార్డును సమం చేశారు. రాజస్తాన్‌తో మ్యాచ్‌లో డకౌట్‌తో అత్యధిక డకౌట్లు అయిన ఓపెనర్‌గా చెత్త రికార్డును రహానే మూటకట్టుకున్నాడు. అజింక్యా రహానే ఈ ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో 67 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినా ఆ మ్యాచ్‌లో కోల్‌కతా ఓడిపోయింది. ఆ తర్వాత ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో 4 సార్లు రహానే రెండంకెల స్కోరును కూడా అందుకోలేకపోయాడు. రాజస్థాన్ కంటే ముందు గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రహానే ఖాతా తెవరకుండానే సున్నాకే అవుట్ అయ్యాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు జరిగిన 7 మ్యాచ్‌ల్లో రహానే 152 పరుగులు చేశారు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కేవలం 155 పరుగులు మాత్రమే చేసింది. . వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 3 వికెట్లతో రాణించాడు. సునీల్ నరైన్ 2 వికెట్లు పడగొట్టాడు. టార్గెట్ ఛేదించే క్రమంలో కేకేఆర్ ఆరంభం చాలా దారుణంగా సాగింది. మొదటి ఓవర్‌లో టిమ్ సీఫెర్ట్ (0), రెండో ఓవర్‌లో అజింక్యా రహానే (0) డకౌట్ అయ్యారు. ఆ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అంగ్‌క్రిష్ రఘువంశీ (10) కూడా తక్కువ స్కోరుకే వికెట్ సమర్పించుకున్నాడు. కామెరూన్ గ్రీన్ (27), రోవ్‌మన్ పావెల్ (23) ఆదుకునే ప్రయత్నం చేశారు. రమణ్‌దీప్ సింగ్ (10) కూడా త్వరగానే అవుటయ్యాడు. 13.3 ఓవర్లలో జట్టు 6వ వికెట్ కోల్పోయినప్పుడు స్కోరు 85 పరుగులు మాత్రమే. దాంతో కోల్‌కతా జట్టుకు రమో ఓటమి తప్పదని అంతా అనుకున్నారు. అప్పుడు రింకూ సింగ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది ఓడిపోయే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను గెలిపించి కేకేఆర్ కు తొలి విజయాన్ని అందించాడు. రింకూ 34 బంతుల్లో 2 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 53 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అనుకూల్ రాయ్ అతడికి సహకరిస్తూ 16 బంతుల్లో 29 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఉత్కంఠపోరులో కేకేఆర్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చాం



### ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఎలాగైనా విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. డానిష్ మలేవార్, క్రిష్ భగత్ అరంగేట్రం చేస్తున్నారని తెలిపాడు. ఈ ఇద్దరి కోసం ర్యాన్ రికెల్టన్, ట్రెంట్ బౌల్ట్‌లపై వేటు వేసామని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. తుది జట్టులో రెండు మార్పులు చేశామని టాస్ సందర్భంగా వెల్లడించిన హార్దిక్ పాండ్యా.. తమ జట్టు పుంజుకోవడానికి ఈ మ్యాచ్ చివరి అవకాశామని చెప్పాడు. 'టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకోవాలని అనుకున్నాం. ఒక జట్టుగా పుంజుకోవడానికి ఇది మాకు చివరి మ్యాచ్. ముంబై ఇండియన్స్ సత్తా చూపించాలని, అందుకోసం ఎలా ఆడాలనే విషయాల గురించి మేం చర్చించుకున్నాం. అందరూ ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మేం పుంజుకున్నాం. ఈ సారి కూడా గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఉన్నాం. ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగాలనుకుంటున్నాం. కష్టకాలం ఉండవచ్చు, కానీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం జట్టుగా మెరుగపడాలి. మా ఓటములకు ఒకే ఒక కారణాన్ని నేను చెప్పలేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. కాబట్టి ఒక సమూహంగా మేం మెరుగుపడాలి. ఇదొక కొత్త రోజు.. సూర్యుడు మళ్ళీ ఉదయించాడు. మేము సానుకూల దృక్పథంతో ఉన్నాం. మా జట్టులో ఈరోజు ఇద్దరు ఆటగాళ్లు అరంగేట్రం చేస్తున్నారు. డానిష్ మలేవార్‌తో పాటు క్రిష్ భగత్ బరిలోకి దిగుతున్నారు. క్రిష్ భగత్ మాకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అతని ప్రదర్శన మమ్మల్ని ఆకట్టుకుంది. మూడు రోజుల క్రితమే అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. జీవితం అంటే ఇదే. ఈ రోజు అతను తుది జట్టులో ఆడుతున్నాడు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతామని చెప్పాడు.

# ఆపద్బాంధవుడు చిరంజీవి..

## రెండు కుటుంబాలకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం



మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తను హీరోనే అని నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న ఇద్దరు సినీ కార్మికుల కుటుంబాలకు వారం వ్యవధిలోనే అండగా నిలిచారు. వారి వైద్య అవసరాల కోసం సుమారు రూ. 20 లక్షల భారీ ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి.

వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న శివనాథ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి తెలిసి చిరంజీవి వెంటనే స్పందించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10.5 లక్షల మొత్తాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శివనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తన వద్ద గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరసయ్య భార్యకు అత్యవసరంగా బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ విషయం తెలియగానే చిరంజీవి తక్షణమే స్పందించి రూ. 9.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, సర్జరీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు.

చిరంజీవి ఇలాంటి సేవలు చేయడం కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి సాయపడ్డారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి వేలాది ప్రాణాలను కాపాడిన సంగతి తెలిసిందే. తన తోటి కళాకారులు, కార్మికులు కష్టాల్లో ఉంటే ఆయన చూపిస్తున్న చొరవ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషణ్ పురస్కారానికి తన సేవా కార్యక్రమాలతో చిరంజీవి మరింత వన్నె తెస్తున్నారని అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్ట్‌లో కూడా పనిచేయనున్నారు.




# రేసింగ్ ట్రాక్‌పై హీరో అజిత్ సత్తా..

## బెల్జియంలో రెండో స్థానంలో టీం!

ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ సహ యజమానిగా ఉన్న రేసింగ్ టీం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. బెల్జియంలోని ప్రఖ్యాత స్పే ఫ్రాంకోర్‌చాంప్స్ సర్క్యూట్‌లో జరిగిన మిచెలిన్ 12ఎ రేసులో 'అజిత్ కుమార్ రేసింగ్ బై రెడ్ యాంట్' టీం రెండో స్థానంలో నిలిచి పోడియంను కైవసం చేసుకుంది. ఈ విజయంతో భారత మోటార్‌స్పోర్ట్స్ అభిమానులు గర్వంతో ఉప్పొంగిపోతున్నారు. 2025 మిచెలిన్ 24ఎ సిరీస్ యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ పోటీ జరిగింది. ఏప్రిల్ 19, 20 తేదీల్లో రెండు భాగాలుగా నిర్వహించిన ఈ 12 గంటల ఎండ్యూరెన్స్ రేసులో అజిత్ టీం 992-ూవీ క్లాస్‌లో బరిలోకి దిగింది. అజిత్ కుమార్‌తో పాటు ఫ్రాన్స్‌కు చెందిన ఫాబియన్ డ్యూఫియక్స్, బెల్జియంకు చెందిన మాథ్యూ విన్సెంట్ ఆర్ డెట్రీ డ్రైవర్లుగా వ్యవహరించారు. వీరు నడిపిన ఎ901 పోర్షే 911 +ఉ3 కప్ (992) కారు రేసులో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది.

ఈ 2025 సీజన్‌లో అజిత్ రేసింగ్ టీం పోడియం ఫినిష్ సాధించడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇంతకుముందు దుబాయ్‌లో జరిగిన 24ఎ రేసులో, ఇటలీలోని ముగెల్లోలో జరిగిన 12ఎ రేసులోనూ మూడో స్థానంలో నిలిచింది. ఇప్పుడు బెల్జియంలో రెండో స్థానాన్ని సాధించి తమ నిలకడైన ప్రదర్శనను కొనసాగించింది. ఈ విజయంపై అజిత్ మేనేజర్ సురేష్ చంద్ర స్పందిస్తూ, "భారత మోటార్‌స్పోర్ట్స్‌కు ఇది గర్వకారణమైన క్షణం. ప్రతిష్టాత్మక స్పే సర్క్యూట్‌లో అజిత్, అతని బృందం అద్భుతమైనా2 పోడియం ఫినిష్ సాధించారు. ప్రపంచ వేదికపై అభిరుచి, పట్టుదలకు ఇది నిదర్శనం" అని సోషల్ మీడియాలో

# వాట్ ఏ జర్నీ...

## పూరీ జగన్నాథ్ కెరీర్ పై విజయ్ సేతుపతి ట్వీట్

టాలీవుడ్ డైనమిక్, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ భారత చలనచిత్ర పరిశ్రమలో 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన దర్శకత్వంలో 'స్లమ్‌డాగ్ - 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పూరీ జగన్నాథ్‌పై ప్రశంసలు కురిపిస్తూ విజయ్ సేతుపతి ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "ఈ 26 ఏళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయ స్వరంతో నిర్మించిన ఒక గొప్ప లెగసీ. ఆయన స్ఫూర్తినిస్తూ, ఉత్తేజపరుస్తూ ఇండస్ట్రీని శాసిస్తున్నారు. పూరీ గారూ, మీతో కలిసి 'స్లమ్‌డాగ్' చిత్రానికి పనిచేయడం గొప్ప అనుభవం. నటులుగా మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు నెట్టే దర్శకులు కావాలి. మీరు ఆ పనిని చాలా సులువుగా చేస్తారు. ఈ సినిమా మనందరికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు. పూరీ మరిన్ని విజయాలు సాధించి, ప్రభావవంతమైన కథలతో ప్రేక్షకులను అలరించాలని విజయ్ సేతుపతి ఆకాంక్షించారు. పూరీ కనెక్ట్స్ పతాకంపై ఛార్మి కౌర్‌తో కలిసి పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, టబు, సంయుక్త, బ్రహ్మాజీ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 'స్లమ్‌డాగ్' చిత్ర బృందం కూడా పూరీకి శుభాకాంక్షలు తెలియజేసింది.





# నో కామెడీ.. ఓన్లీ సీరియస్.. రూట్ మార్చిన తరుణ్ భాస్కర్!


టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ ఇప్పుడు అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు సరదాగా సాగే యూత్ ఫుల్ కామెడీ సినిమాలతో అలరించిన ఆయన, ఇకపై తన రూట్ మార్చబోతున్నారు. సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుల స్ఫూర్తితో పక్కా సీరియస్ డ్రామాలు తీయాలని ఫిక్స్ అయ్యారు. ఈ మార్పు వెనుక ఉన్న అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కామెడీకి గుడ్ బై.. సీరియస్ డ్రామానే నా టార్గెట్: 'పెళ్ళి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' వంటి సినిమాలతో యూత్ లో క్రేజ్ సంపాదించిన తరుణ్ భాస్కర్, ఇకపై తన కెరీర్‌లో కొత్త చాప్టర్ మొదలుపెట్టబోతున్నారు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో కామెడీ పాళ్లు ఎక్కువ. కానీ, ఇకపై ఆ కామెడీని పక్కన పెట్టి 'సందీప్ రెడ్డి వంగా', 'ఆదిత్య ధర్' వంటి దర్శకుల శైలిలో పవర్‌ఫుల్ అండ్ సీరియస్ డ్రామాలను తెరకెక్కించాలనుకుంటున్నారు. కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రేక్షకుల గుండెల్లో బలంగా నాటుకుపోయే కథల వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. అర్జున్ రెడ్డి లాంటి రా అండ్ రస్టిక్ సినిమాలు తనపై గట్టి ప్రభావం చూపాయని తరుణ్ స్వయంగా వెల్లడించారు. ూశ్రీంశీ =ఘుఎ - రాజమౌళిని చూసి ఆశ్చర్యపోతున్న టీం కమిట్ అయిన సినిమాలు పూర్తి కాగానే కొత్త అవతారం: ప్రస్తుతం తరుణ్ భాస్కర్ చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవి పూర్తి కావడానికి దాదాపు రెండేళ్ల సమయం పడుతుందని ఆయన అంచనా వేస్తున్నారు. అయితే, ఒకసారి ఈ బాధ్యతలు తీరగానే, తన పంథాను పూర్తిగా మార్చేస్తానని స్పష్టం చేశారు. ఈ గ్యాప్‌లో ఆయన నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. మే 1న విడుదల కాబోతున్న 'గాయపడ్డ సింహం' చిత్రంలో ఆయన హీరోగా నటించారు. ఇక ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇప్పటివరకు చూసిన తరుణ్ భాస్కర్ వేరు, ఇకపై చూడబోయే వెర్షన్ వేరనే సంకేతాన్ని ఆయన క్లియర్ గా ఇచ్చేశారు.

# ఇద్దరి భామల నయా స్ట్రాటజీ!



హీరోయిన్ల పాత్రల్లో ఎన్నో రకాల మార్పులు చోటుచుసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ అంటే కేవలం పెద్ద సినిమాల్లో గ్లామర్ కోసమో? పాటల కోసమో? అనే భావన ఉండేది. కానీ దీపికా పదుకోణే, రష్మికా మందన్నా వంటి అగ్ర కథానాయికలు ఆ మూస పద్ధతిని తాజాగా చెరిపేస్తున్నట్లే కనిపిస్తుంది. కెరీర్ ప్లానింగ్‌లో భారీ కమర్షియల్ చిత్రా లతో పాటు కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను , నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీపికా పదుకోణే కెరీర్‌ను గమనిస్తే కమర్షియల్ పాత్రలకు పూర్తిగా దూరం కాకుండా తెలివైన ఆట ఆడుతోంది. ఓవైపు ఆ తరహా పాత్రలకు కమిట్ అవుతూనే? మరోవైపు -గెహ్రాయియాన్-, -పద్మావత్- వంటి ప్రయోగాత్మక చిత్రాల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసనే కాకుండా? కథను మలుపు తిప్పే బలమైన పాత్రల కోసం దీపిక ఫోకస్ చేసి పని చేస్తోంది. ఇది అమ్మడి మార్కెట్ విలువను పెంచడమే కాదు. నటిగా ఆమెలోని విలక్షణతను ప్రపంచానికి చాటి చెబుతోంది. టాలీవుడ్ సంచలనం రష్మిక మందన్నా? కూడా ఇదే బాటలో నడుస్తోంది. -పుష్ప- వంటి కమర్షియల్ సక్సెస్‌ల తర్వాత ఆమె కేవలం భారీ చిత్రాలకే పరిమితం కాకుండా? -మైసా- వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్ , చిన్న సినిమాల్లోనూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకు కమిట్ అవుతోంది.

గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే ఎక్కువ మార్కులు పడతాయని గ్రహించిన రష్మిక విభిన్నమైన జోనర్లను ప్రయత్నిస్తోంది. అలా అమ్మడు తన ఇమేజ్‌ను మార్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్మికకు అన్ని భాషల ప్రేక్షకులలో ఆదరణ పెరుగుతోంది. ఈ నయా స్ట్రాటజీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం లాంగ్ కెరీర్. గ్లామర్ అనేది ఒక వయసు వరకే పరిమితం. కానీ నటన అనేది దశాబ్దాల పాటు గుర్తింపును ఇస్తుందని నేటి తరం హీరోయిన్లు నమ్ముతున్నారు. చిన్న సినిమాల్లో నటించడం వల్ల నటిగా వారి ప్రతిభకు పదును పెట్టడమే కాదు. కొత్త దర్శకులకు అండగా నిలిచినట్లు అవుతుంది. దీంతో పరిశ్రమలో వారి గౌరవం పెరుగుతుంది. అలాగే ఓటీటీ విప్లవం కూడా హీరోయిన్ల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చిందన్నది కాదనలేని నిజం. పెద్ద సినిమాల్లో అతిథి పాత్రల కంటే? చిన్న సినిమాల్లో , వెబ్ సిరీస్‌లలో లీడ్ రోల్స్ వచ్చే గుర్తింపుతో మంచి అవకాశాలు ఒడిసి పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ లెక్కల కంటే ప్రేక్షకులు కంటెంట్‌కే పట్టం కడుతున్నారు. అందుకే స్టార్ హోదా ఉన్నా? రిస్క్ తీసుకొని విభిన్నమైన కథలను ఎంచుకోవడం హీరోయిన్ల ధైర్యానికి - దూరదృష్టికి నిదర్శనం. దీపికా పదుకొణే, రష్మికా మందన్నా? వంటి భామలు సృష్టిస్తోన్న ఈ ట్రెండ్ రాబోయే తరం హీరోయిన్లకు దిక్సూ చిలా మారుతోంది. గ్లామర్ అనేది అలంకారం మాత్రమేనని అసలైన బలం నటనలోనే ఉందని ఈ భామలు నిరూపిస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: